



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
గురువారం 2-4-2026 పేజీలు : 6


# ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు "గిట్టు బాటు ధర"

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

-నెల్లికుదురు లో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నెల్లికుదురు, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి):**
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్వాడ్డకా రైతులకు పెద్ద పీట వేసి గిట్టు బాటు ధర కల్పించ డం జరిగిందని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ నియోజక వర్గం నెల్లికుదు రు మండల కేంద్రాలోని మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో సహకార సంఘం వారి ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లా డుతూ, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందన్నారు.రైతు భరోసా నిధులు కూడా ఇస్తుందని, రైతు సంక్షేమం కోసంఅనేక సంక్షేమ పథకా లు అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కింద న్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు

మిగతా 4లో...




# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించండి
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**మహబూబాబాద్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిదిః**
రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు స్థానిక ఎమ్మార్వో సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుధవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా పేపర్ నుండి గ్రామ సభల ద్వారా 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని గ్రామాలలో ఉన్న సమస్యలతో పాటు మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను సర్పంచ్ కౌన్సిలర్లు చైర్మన్లు అదేవిధంగా కార్యదర్శులు వార్డు సభ్యులు వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరు ప్రజల సమస్యల పట్ల అనునిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి కోసం ఇందిరమ్మ ఇళ్లను రెండో విడత ఇవ్వనున్నట్లు మరో ప్రతి గ్రామానికి 45 ఇళ్ల చొప్పున ఇస్తున్నామని ఆయన తెలియజేశారు

మిగతా 5లో...

# మారకద్రవ్యాల అక్రమ రవాణా పై చట్టరీత్య చర్యలు

- ఎస్సై చిర్ర రమేష్ బాబు
- అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాల నల్లబెల్లం, ఒక్క బస్తా పటిక , 5 లీటర్ల గుడుంబా పట్టివేత
- నలుగురి పై కేసు నమోదు
- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, ఇిద్దరు పరారు

**నెల్లికుదురు, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి):**
నిషేదిత మారకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరిం చారు.ఎస్సై తెల్పిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం బోలెరో ట్రాలీ, 2 లక్షల, 7 వేల రూపాయల విలువ గల 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటిక, 5 లీటర్ల నాటు సారాయి స్వాదీనం చేసుకోవడం జరిగిందని పెట్రోల్లింగ్ చేస్తూ నైనాల గ్రామ క్రాస్ రోడ్డు వద్దకు వెళ్ళేసరికి, అక్రమంగా నల్లబెల్లం, పటిక, నాటు సారాయి తరలిస్తున్న బోలెరో వాహనం రాగా, అట్టి బోలెరోను

మిగతా 6లో...



# దాతృత్వగుణం కొందరికే "సాధ్యం"

**-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**-వెంకన్న దాతృత్వంతో బడి పిల్లల రవాణా సౌకర్యం కల్పించడం అభినందనీయం**

**నెల్లికుదురు. ఏప్రియల్ 01,(ప్రజా జ్యోతి):**
నేటి సమా జం లో నాకెంటిలే అను కొనే రోజుల్లో దాతృ త్వం చూపించడం కొందరికే సాధ్యమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నా రు.బుధవారం మండలం లోని పార్వతమ్మ గూడెం ప్రాథమిక పాఠశాలకు మారుమూల ప్రాంతాలనుండి పాఠశాలకు రాక పోకలలో ఇబ్బందులు పడుతున్నతరుణంలో విద్యార్థుల సౌకర్యార్థం లైబ్రేరియన్ భూక్యా వెంకన్న దాతృత్వం చూపి విద్యార్థులకు వాహన సౌకర్యం కల్పించిన వాహనమునకు మురళి నాయక్ రిబ్బన్ కట్ చేసి లాంచానంగా ప్రారంభిం చారు.అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాతూ,ఈవాహనం అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాల విద్యార్థులు సమయానికి పాఠశాలకు హాజరవుతూ, విద్యను నిరంతరంగా కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నదన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల విద్యార్థుల చదువుకు ఇది ఒక ప్రోత్సాహకరమైన అడుగుగా నిలుస్తుందన్నారు.పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణపు పనులను ఆరు మసాలాలో చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్,స్థానిక సర్పంచ్ ఎదళ్ళపూలమ్మ పాఠశాల ప్రధానోపాధ్యా యులు హెచ్చు,



నరేందర్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాక ర్ గౌడ్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయక్,జిల్లా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు నాయిని సత్య పాల్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎఎంసి డైరెక్టర్లు జిల్లా మండల నాయకులు,ఉపాధ్యా యులు ప్రవీణ్ నాయక్, వెంకటరత్నం,రంజిత్ కుమార్ తదితరులుపాల్గొన్నాగా,విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజం అందరూ తోడ్పడాలని ఇందులో భాగంగానే వాహన సౌకర్యం దాత భూక్యా వెంకన్న సేవాభా వానికి పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# మూడేళ్లు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలి

**చైర్ పర్సన్ బానోత్ సునీత**



**కేసముద్రం, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):**
మూడేళ్లు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ భానోత్ సునీత అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులో రేకుల తండా అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నరులకు పౌష్టిక ఆహారం అందించాలని, ఆరోగ్యలక్ష్మి చైర్మన్గా భానోత్ సునీతతో పాటు బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులతో 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సునీత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి హాజరయ్యేలా కృషి చేయాలని బాల్య దశ విద్య ప్రధానమైనదని భవిష్యత్తుకు అవసరమైన మానసిక బలాన్ని పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దుర్గ, అంగన్వాడీ టీచర్స్ వాలి, సోనీ, లక్ష్మి, స్నేహ ,కళ్యాణి ,లావణ్య తదితరులు ఉన్నారు.



# తొర్రూరులో వామపక్ష పార్టీల రాస్తారోకో

**తొర్రూరు, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ):**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్లాదిమంది కార్మికుల హక్కులను కాలరాస్తూ నేటి నుంచి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గ చరిత్రలో బ్లాక్ డేగా నిలిచిపోతుందని వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, కొత్తపల్లి రవి, జమ్ముల శ్రీను అన్నారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు బుధవారం బ్లాక్ డే జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా తొర్రూర్ లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడిదారుల అనుకూల లేబర్ కోడ్స్ అమలులోకొచ్చిన ఏప్రిల్ ఒకటి ని చీకటిరోజుగా వారు అభివర్ణించారు. పని గంటల పెంపు, యూనియన్ పెట్టుకునే హక్కును కోల్పోవడం, సమ్మె చేయటం నేరంగా మారిన ఈ లేబర్ కోడ్స్ కార్మిక వర్గంను కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల వరదకు అడ్డం వస్తున్న కార్మిక హక్కుల చట్టాలు గతి పది సంవత్సరాల నుండి అమలు చేయలేని మోడీ ప్రభుత్వం నేడు పెట్టుబడిదారుల ఒత్తిడికి తలగ్గిందని అన్నారు. వలసవాదులైన బ్రిటిష్ దోపిడీదారుల కంటే మరింత దూకుడుగా భారత పెట్టుబడుదారి వర్గం కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవటానికి ఈ లేబర్ కోడ్స్ ఒక అస్త్రంగా ఉపయోగపడనున్నాయని అన్నారు. మేక్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, అచ్చేదిన్ అనే పదాలకు అర్థాలు కార్మిక వర్గానికి వ్యతిరేకమైనవని అర్థం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 60 లక్షల మంది కార్మిక వర్గం కు ఈ లేబర్ కోడ్ అమలు చేయమని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓమ బిక్షపతి,శ్రీరాం పుల్లయ్య, మంగళపల్లి నాగరాజు, ఎండి షరీఫ్ , బందు మహేందర్, గణపురం లక్ష్మణ్, పల్లెల వెంకటేశ్వర్లు యాకన్న వెంకటేశ్ ,రవి, మధు, మహేష్, మల్లయ్య, వెంకన్న, మురళి ,వెంకన్న తదితరులు ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని కార్మికులు తమ నిరసనను తెలియజేశారు.



# కార్మికులకు ఉరితాళ్లుగా మారిన లేబర్ కోడ్ లు




**కేసముద్రం, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):**
నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఎఐటియుసి అనుబంధం ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు హక్కులు కావాలని అనేక పోరాటాలు చేయడం ద్వారా కార్మికులకు హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయి అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్పొరేట్ బడా పారిశ్రామిక శక్తులకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్ లు గా విభజించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కార్మికుల శ్రమను కారు చౌకగా దోచుకునేందుకే చట్టాలను సవరించిందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినాలుగా మార్చిందన్నారు. ఈ విధానం బిజెపి సర్కార్ కార్మికుల త్యాగాలను, పోరాటాలను కించపరచడమేనన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కార్మికుల యొక్క రెట్లు దానికి అనుకూలంగా పెరగడం లేదని విమర్శించారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్గొండ వెంకన్న, ాఖ మౌలానా, ఉప్పలయ్య, వెంకన్న,పాషా, పయ్యావుల వెంకన్న, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు అంగడి టెండర్ దక్కించుకున్న భూక్యా సురేష్

**గూడూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి బుధువారం జరిగే అంగడి లీజ్ గడువు ముగియడం తో కొత్త లీజ్ టెండర్లను పిలువగా టెండర్ లో అంగడి లీజ్ పొందినవారు **భూక్యా సురేష్** ఈ రోజు అంగడి బాధ్యతలు అప్పగించిన గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ శ్రీ **వంకుడోత్ సునీత కోమ్మలు** నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ **బిరం శ్రీపాల్ రెడ్డి** గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ **చంటి స్వామి** జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి **ఎం డి రసూల్** బ్లాక్ కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి **శివరాత్రి సంపత్** టౌన్ కార్యదర్శి **సూర శ్రీను** వార్డు సభ్యులు ఇనుముల యాకంభ్రం. వంకుడోత్ శ్రీనివాస్.ఉట్ల శిరీష రాజేష్. పత్తేం వెంకన్న. గోనే శిరీష శోభన్. చీరబోయిన కుమార్. నక్క సతీష్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మండల శ్రీను. విరమలు. నాగయ్య. పేరాల సురేందర్. రూపురెడ్డి వెంకటరెడ్డి.ధోని యాదగిరి. ఎం డి అంకుష్. ఎం డి హుసేన్. ఎం డి షాజహాన్. తంగెళ్లపల్లి సునీల్.ఓర్సు సూరయ్యా. పాపని. శ్రీను.నాగలి వీరస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.



# నూతన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- శివ్వారపు శ్రీధర్, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి**

**బయ్యారం ఏప్రిల్ 1 ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...... 44 కార్మిక చట్టాలను 4 కోట్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల భవనం ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఏరియా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ పొన్నం శ్రీను, గుండ్ల రామన్న, రాంబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంను కామ్రేడ్ శివ్వారపు శ్రీధర్ మాట్లాడుతూ....నూతన నాలుగు లేబర్ కోర్స్ వల్ల కార్మికులు కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును కోల్పోతారని, మహిళలను రాత్రి వేళలో పని చేయించుకునే విధంగా ఈ చట్టంలో ఉందని, దీని వల్ల మహిళలకు పని ప్రదేశాల్లో అభద్రత,రక్షణ కురవడుతుందని వారు విమర్శించారు. ఈ చట్టాల ద్వారా కార్మికుల పని సమయం 8 గంటల నుండి 12 గంటలకు పెంచారని, దీనివల్ల కార్మికులు శారీరక మానసిక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన చేశారు. పని గంటల పెంపు అనేది కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే తప్ప, కార్మికులకి ఒరిగేది ఏమీ లేదని వారు అన్నారు. తక్షణమే మన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయమని తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా అనేకమైన కార్మికులకు నష్టకరమైన చట్టాలు ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని, తక్షణమే వాటిని రద్దు చేయాలని లేనియెడల దేశవ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి పాలనను స్తంభింప



చేస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్ర సీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య, టీబీవోసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం, (టిబిఓసి) జిల్లా అధ్యక్షులు పులిగిల్ల మల్లయ్య,తదితరులు ప్రసంగించగా (టిబిఓసి) బయ్యారం ఏరియా నూతన కమిటీని అధ్యక్ష,కార్యదర్శులు గా కామ్రేడ్ కందగట్ల రాముడు, కా.పొన్నం శ్రీను, లతో పాటు 18 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నాలుగు లేబర్ కోడ్స్ ను దేశవ్యాప్తంగా అమలు చేయడానికి నిరసిస్తూ గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చల్ల మల్లయ్య, చలమల కందగిరి, రాంబాబు, పొన్నం వినయ్, బజార్, రామగిరి నాగరాజు, తుపాకుల శ్రీకాంత్, ఏనుగుల మురళి, ముత్తంశెట్టి రవి, మెరుగు మల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

**-కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన**

**కేసముద్రం,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**
కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల గ్రామంలో బుధవారం సిఐటియు బిల్డింగ్ రంగం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు, బ్రిటిష్ కాలంలో కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందని, కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, 12 గంటల పని దినాన్ని 8 మీది గంటలకు కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా రాష్ట్రంలోని



కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కార్డు కలిగిన కార్మికులకు టెస్టులు చేయడం వల్ల కార్మికుల నిధులను వృధా చేయడమే తప్ప కార్మికులు ఎలాంటి ఉపయోగం లేదని టెస్టులను తక్షణమే రద్దు అన్నారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం సరికాదని ,ఇతర సంస్థలకు మళ్లించిన నిధులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో జమ చేయాలని, సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడేశీ చేసిన వెంకటేశ్వర్లు. ఏదునూరి శ్రీనివాస్ చెక్కల కట్టయ్య ఉప్పలయ్య వెంకన్న వెంకటస్వామి కూనం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు సిఐ వినయ్ కుమార్ ను కలిసిన సర్పంచ్ మమత భాస్కర్ నాయక్

**మహబూబాబాద్ జిల్లా గూడూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతిః**
గూడూరు మండలం గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీఐ వినయ్ కుమార్ ను ఈరోజు పోనుగోడు గ్రామ సర్పంచ్ బానోత్ మమత భాస్కర్ నాయక్ లు, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించారు.పోనుగోడు గ్రామం లో నేర నియంత్రణ, లతో పాటు ఎలిమెంట్ యొక్క ఉపయోగాలను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని వివరిస్తామని గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని సిఐ విజయ్ కుమార్ కు హామీ ఇవ్వడం జరిగిందని అదే విధంగా పొనుగోడు గ్రామం ప్రజలపై సిఐ యొక్క



ప్రేమాభిమానాలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముత్యం లక్ష్మయ్య, వార్డ్ సభ్యులు బానోత్ మన్న నాయక్ లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- సిడిపిఓ ఎల్లమ్మ**

**మరిపెడ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి)ః** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు. బుధవారం ఆమె మరిపెడ మండలం గిరిపురం గ్రామంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో జరిగిన తల్లుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో



పౌష్టికాహార లోపం అధికమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల పోషకాహారం అందిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు,చిన్నారులు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు.పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు,ఆకుకూరలు, పప్పు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనత,తదితర సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా జీవించడంతో పాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు..ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు,గుడ్లు,ఆకుకూరలు, పప్పు దినుసులు,చిరు ధాన్యాలను గర్భిణులు,బాలింతలు,చిన్నారులు క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం పోషక విలువతో కూడిన ఆహారాన్ని అందిస్తుందన్నారు.అంగన్వాడీ సేవలను గర్భిణులు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం టిహెచ్ఆర్,బాలమృతం, గుడ్లు, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బాదావత్ నీల, సూపర్ వైజర్లు రాణి, ఉషా,గ్రామ కార్యదర్శి లావణ్య,టీచర్ రాధ,ఆయా ఉమ, తల్లులు గర్భిణులు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**బయ్యారం,ఏప్రిల్ 1. ప్రజా జ్యోతిః**కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని తీసుకువచ్చిన సర్క్యులర్ ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోర్సు రద్దు



చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిరసిస్తూ బుధవారం జాతీయ రాష్ట్రీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం బయ్యారంలో మెయిన్ రోడ్డుపై మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ రాష్ట్ర నాయకులు బిళ్ళ కంటి సూర్యం ఐఎఫ్ టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్కె.మదర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కార్మికులు సాధించుకున్న చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి బుధవారం వాటి అమలుకు పూనుకోవడం చాలా దుర్మార్గమన్నారు.దేశంలో 44 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి ఎటువంటి హక్కులు లేవన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్స్ వలన కార్మికునికి తన హక్కును సాధించుకునే అధికారాన్ని కోల్పోతాడని కనీసం తన సమస్యపై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే స్థితిని కోల్పోతాడని యజమాన్యానికి ఎదురు తిరగకుండా కట్టు బానిసలుగా పని చేసే విధానానికి నిదర్శనమే లేబర్ కోడ్లని అన్నారు.కార్మికులు అనేక సంవత్సరాలుగా కొట్లాడి సాధించుకున్న హక్కులను అలానే ఉంచి నేడు తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చే నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కోశాధికారి పూజల లచ్చయ్య,భక్తుల ధనంజయ,గుర్రం పూర్ణ,జల్లి వెంకన్న, ఎస్కె.జానీ, సిఐటియు నాయకులు రాయబారపు,అప్పయ్య,రాము,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతర పోస్టర్ ఆవిష్కరణ



**మరిపెడ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మాకుల తండా పరిధిలోని భావసంగ్ మహారాజ్ మరియు మ్యారమా భవానీ క్షేత్ర జాతర సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం మరిపెడ హెడ్ క్వార్టర్‌లోని ఐబీ గెస్ట్ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..ఏప్రిల్ 2న మాకుల భావసంగ్ మహారాజ్ క్షేత్రంలో స్వామి తలంబ్రాలకార్యక్రమంనిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 15న బండ్లు తిరిగే ప్రత్యేక కార్యక్రమంతో పాటు జాతి తరఫున 7 మంది అమ్మవార్లకు,6మంది జాతి గురువులకు భోగ్ భండార్ నిర్వహించనున్నట్లు వివరించారు. అదే రోజు మాకులలో రెండవ జాతి ఆత్మగౌరవ సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. భావసంగ్ మహారాజ్ లంబాడీ సమాజానికి ఎంతో ప్రీతిపాత్రుడని, హతిరామ్ మహారాజ్, బుడియా బాపూ వంటి గురువులు కూడా సమాజంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారని గుర్తుచేశారు. మరిపెడ మాకుల తండాలో భావసంగ్ మహారాజ్ ఆలయం, రంగుండ్లలో బుడియా బాపూ గుడి, తిరుపతిలో హతిరామ్ మహారాజ్ గుడులు భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో లోకమసంద్ మహారాజ్ ఉత్సవాలు రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నట్లే భావసంగ్ మహారాజ్ ఉత్సవాలను కూడా రాష్ట్ర స్థాయి పండగగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. మ్యారమా భవానీ విగ్రహ ప్రతిష్టకు ఏడాది పూర్తయినప్పటికీ శిలాఫలకం ఏర్పాటు చేయలేదని, వెంటనే శిలాఫలకాలు మరియు బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడీ సంఘాల రాష్ట్ర నాయకులు భరత్ నాయక్, జిల్లా నాయకులు భూక్యా గోపి నాయక్, బోడ రమేష్ నాయక్, జరుపుల సురేష్ నాయక్, పూజారి సీతారాం నాయక్, రాజేష్ నాయక్, రాజేందర్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నిరసన



**గార్ల ఏప్రిల్1( ప్రజాజ్యోతి ):** కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నల్ల జెండాలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయమంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ఈశ్వర్ లింగ వీరాస్వామి, వి వెంకటేశ్వర్లు,ఎం నాగమణిఎల్లయ్య ఉపేందర్ రెడ్డి సత్యం వీరభద్రం కొండయ్య బాజీ ఇస్తారిసర్వర్,ల్ మల్లయ్య ప్రవీణ్ పద్మ కోటయ్య సర్వయ్య లక్ష్మి సుజాత హమాలీ యూనియన్ కార్మికులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు “గిట్టు బాటు ధర”

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**-నెల్లికుదురు లో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం**






**నెల్లికుదురు, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి):** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డకా రైతులకు పెద్ద పీట వేసి గిట్టు బాటు ధర కల్పించ డం జరిగిందని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ నియోజక వర్గం నెల్లికుదు రు మండల కేంద్రాలోని మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో సహకార సంఘం వారి ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లా డుతూ, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందన్నారు. రైతు భరోసా నిధులు కూడా ఇస్తుందని, రైతు సంక్షేమం కోసంఅనేక సంక్షేమ పథకా లు అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కింద న్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే అమ్ముకోవాలని. అలకాకుండా దళారుల మాటలు నమ్మి రైతులు మోస పోవద్దని సూచించా రు. రైతులు పండించిన పంటనుతమ పొలంల దగ్గర్నె శుభ్రం చేసుకొని మార్కెట్ కు తీసుకువచ్చిన యేడల వెంటనే ధాన్యాన్ని కాంటాలు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్ర మంలోతహసీల్దార్ చందా నరేష్,పర్సన్ ఇన్ ఛార్జ్ మనోహర్ రావు, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి మహేందర్, స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న,సి ఇ ఓ బంధారపు యాదగిరి మార్కెట్ ఇంచార్జీ నాగరాజు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ నాయకులు బాలాజీ నాయక్, సత్యపాల్ రెడ్డి, జెల్ల వెంకటేష్, రాస వెంకట్ రెడ్డి. దాసరి ప్రకాష్, బండపల్లి కృష్ణ ఎ ఎంసి డైరక్టర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

**అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,సర్పంచ్**




**దంతాలపల్లి, మార్చి 1(ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలందరూ సంక్షేమంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో వాహనాలు ఉన్న వారందరూ హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని,అలాగే తమ ప్రాణాలను కాపాడుకోవాలని సర్పంచ్ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసుల సహకారంతో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించారు. గ్రామానికి వచ్చేవారు హెల్మెట్ ధరించి రావాలని లేని యెడల గ్రామం లోపలికి అనుమతి లేదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. దీంతో పాటు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ యువత పాల్గొన్నారు.

# గూడూరు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో



గూడూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి గూడూరు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గొల్లగూడెం లో ఉన్న అంగన్వాడీ కేంద్రం సెంటర్ ను సందర్శించి అంగన్వాడీ వసతులను పరిశీలించి పిల్లలకు అందవలసిన పౌష్టిక ఆహారం మరియు పిల్లలకు సంబంధించిన ఆహార సంబంధిత వస్తువులు ఎటువంటి దుర్వినియోగం కాకుండా పిల్లలకి మెను ప్రకారం ఆహార పదార్థాలు అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు సూచించి పిల్లలకి వండిన వంట పదార్దాలను పరిశీలించిన గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వంకుడోత్ సునీత కోమ్మలు నాయక్ గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ చంటి స్వామి జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి లిఎం డి రసూల్ వార్డు సభ్యులు నక్క సతీష్. చీరబోయిన కుమార్. వంకుడోత్ శ్రీను. గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు మండల శ్రీను. రాంచంద్రు. రంజిత్ . అంగన్వాడీ సూపర్ వైజర్ కళావతి. తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన

**అల్లం నాగేశ్వరరావు**



**కేసముద్రం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ ఆర్ అండ్ బి డిఈ శ్రీకాంత్ గౌడ్ సౌమ్య వివాహ వేడుకలు హనుమకొండలోని డి కన్వెన్షన్ హాల్ లో బుధవారం జరగగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించండి
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్





**మహబూబాబాద్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**
రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు స్థానిక ఎమ్మార్వో సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుధవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా పేపర్ నుండి గ్రామ సభల ద్వారా 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని గ్రామాలలో ఉన్న సమస్యలతో పాటు మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను సర్పంచ్ కౌన్సిలర్లు చైర్మన్లు అదేవిధంగా కార్యదర్శులు వార్డు సభ్యులు వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరు ప్రజల సమస్యల పట్ల అనునిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి కోసం ఇందిరమ్మ ఇళ్ళను రెండో విడత ఇవ్వనున్నట్లు మరో ప్రతి గ్రామానికి 45 ఇళ్ల చొప్పున ఇస్తున్నామని ఆయన తెలియజేశారు అంతేకాకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో లక్ష లా రూపాయలు వసూలు చేసి వదిలేసిన వాటిని సైతం త్వరలో పరిష్కరిస్తామని వాటిని దృష్టిలో పెట్టుకుని మీకు మీ పేరు వచ్చిన ఇళ్లను నిర్మించుకోకుండా వారి వైపు చూడకూడదని ఆయన కోరారు ప్రజాపురంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సమస్యల పరిష్కారం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మారుబైన వెంకటేశ్వర్లు మూల మురళీధర్ రెడ్డి గుండం రాజు పల్లి సర్పంచ్ గునుగంటి కమలాకర్ ఆయా గ్రామాల సర్పంచులు రమేష్ సుగుణమ్మ బి క్కు నాయక్ రవి నాయక్ రెడ్డి నాయక్ లతోపాటు జిల్లా నాయకులు వల్లూరు కృష్ణారెడ్డి టిఆర్ఎస్ వెంకన్న గమ్ గారుబోయిన శ్రీనివాస్ ఉప సర్పంచ్ జీవన్ దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో మంగపతి రావు వర్ధంతి



**గార్ల ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ):**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడమే ఐతపు మంగపతి రావు కి నిజమైన నివాళులు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.గార్ల మండల సిపిఎం పార్టీ నిర్మాతలలో ప్రముఖులు ఐతపు మంగపతి రావు వర్ధంతిని బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ మంగపతి రావు చిన్నతనం నుండే అభ్యుదయ భావాలను అలవర్చుకొని నమ్మిన సిద్ధాంతం కోసం అణగారిన వర్గానికి చెందిన ప్రజలు కార్మికులు రైతుల వర్గాల కోసం నిరంతరం ఉద్యమాలు చేశారని అన్నారు. ముఖ్యంగా హమాలీ కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ మండల నాయకులు వీరాస్వామి ఇమ్మిడి గోవింద్ నాగమణి ఈశ్వర్ లింగం ఎల్లయ్య రమా బాజీ వీరభద్రశీ ఇస్తారి నాగేశ్వరావు పద్మ సుజాత నాగమణి సిపిఎం కార్యకర్తలు హామాలీ కార్మికులు ఉన్నారు.

# గుండెపుడి గ్రామంలో ముస్లిం నూతన కమిటీ ఎన్నిక

**మరిపెడ,ఏప్రిల్1(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ముస్లిం సోదరులు ఏకాభిప్రాయంతో కొత్త కమిటీనిఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం మత పెద్దలు సమావేశమై కమిటీ పదవులను ఖరారు చేశారు. కమిటీ అధ్యక్షులుగా షేక్ షరీఫ్, కార్యదర్శిగా షేక్ డా. యాకూబ్(ఆర్.ఎం.పి), ఉపాధ్యక్షులుగా షేక్ మహిముద్దీన్,సహాయ కార్యదర్శిగా షేక్ యాకూబ్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా షేక్ యాకూబ్, షేక్ లతీఫ్ సాబ్,షేక్ ఇమాం సాబ్ ఎంపిక కాగా,కోశాధికారిగా షేక్ నిజాం,షేక్ సొందు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ షరీఫ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ముస్లిం సోదరుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ముస్లిం సమాజ అభివృద్ధి కోసం అందరిని కలుపుకుని ముందుకు సాగుతూ,మౌలిక



సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముస్లిం సోదరులు,యువకులు పాల్గొన్నారు.

# జనగణన విధులను ప్రభుత్వ నిబంధన ప్రకారం కేటాయించాలి

**టి పి టి ఎఫ్**

**గార్ల ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి ):**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న జనగణన-2027 సిబ్బంది ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగుల సీనియారిటీ మరియు హోదాలను పరిగణలోకి తీసుకొని ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు విధులను కేటాయించాలని సిబ్బంది కి విధుల కేటాయింపులో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని వంద శాతం అంగవైకల్యం కలవారు గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లుల వంటి అశక్త ఉద్యోగులు ఎవరైనా మండలంలో పనిచేస్తు ఉంటే అటువంటి ఉద్యోగులను సంబంధిత అధికారి ద్వారా ముందుగానే గుర్తించి వారిని జన గణన విధుల నుండి మినహాయింపును ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గార్ల మండల శాఖ పక్షాన గార్ల డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్ కి ప్రాతినిధ్యం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాలాజీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి కార్యదర్శులు గుగులోత్ సంతు రామనాధం ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటస్వామి జీవోల కమిటీ కన్వీనర్ ప్రవీణ్ అకడమిక్ కమిటీ కన్వీనర్ సామా గౌరవ సలహాదారులు రాజశేఖర్ కన్నయ్య కార్యకర్తలు కిరణ్ అనిల్ నాగరాజు యాకయ్య పాల్గొన్నారు.




# అనారోగ్య బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్

- చెక్కు అందజేసిన సర్పంచ్ కొండయ్య



**మరిపెడ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండలం నేతావత్ వర్కాజాల్ పంచాయతీ పరిధిలోని భజన తండాకు చెందిన గుగులోతు ఝాన్సీ వీరన్నకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ కొండయ్య బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ,అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ పథకం వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా బలహీన వర్గాలకు పెద్ద సహాయం అందిస్తున్నదని ఆయన కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

## జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి

**మహబూబాబాద్/ఏప్రిల్.01లిప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**
జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలకు 18 మండలాల నుంచి 121 మంది విద్యార్థులు హాజరై పోటీలలో పాల్గొన్నారని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి తెలిపారు.ఈ సంద ర్భంగా అధికారి మాట్లాడుతూ..తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో నాలుగవ తరగతి ప్రవేశం పొందేందుకు మూడవ తరగతి చదువుతున్న బాలబాలికలకు వివిధ అంశాల్లో 9 రకాల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి, వారి ప్రతిభ




ఆధారంగా మార్కులు కేటాయించామన్నారు. ఈ పోటీలలో జిల్లా స్థాయిలో ఎంపికైన 10 మంది బాలికలు, 10 మంది బాలురకు ఏప్రిల్ 27 నుంచి హకీంపేట క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ చికిత్స మరియు అవగాహన

**మహబూబాబాద్, ఏప్రిల్.01 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**



జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల పురోగతిపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు, ౼ా౼ు సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు ౧×౦ స్క్రీనింగ్, మరియు హెచ్ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, హెచ్ఐవి నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షిత జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించారు. లింక్ వర్కర్స్, సర్వోదయ స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్స్, సమన్వయంతో పనిచేసి హెచ్ఐవి కేసుల గుర్తింపు, చికిత్సలో శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, నీలిమా శ్వేత,ఆశోక్, సారంగం సిఎస్ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ , కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల అక్రమ రవాణా పై చట్టరీత్య చర్యలు

**-ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**- అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాల నల్లబెల్లం, ఒక్క బస్తా పటిక , 5 లీటర్ల గుడుంబా పట్టివేత**

**- నలుగురి పై కేసు నమోదు, - ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, లిఇద్దరు పరారు**



**నెల్లికుదురు, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి):**
నిషేదిత మారకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరిం చారు.ఎస్సై తెల్పిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం బోలెరో ట్రాలీ, 2 లక్షల, 7 వేల రూపాయల విలువ గల 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటిక, 5 లీటర్ల నాటు సారాయి స్వాదీనం చేసుకోవడం జరిగిందని పెట్రోల్లింగ్ చేస్తూ నైనాల గ్రామ క్రాస్ రోడ్డు వద్దకు వెళ్ళేసరికి, అక్రమంగా నల్లబెల్లం, పటిక, నాటు సారాయి తరలిస్తున్న బోలెరో వాహనం రాగా, అట్టి బోలెరో ను పట్టుకొని అందులో ఉన్న వ్యక్తులు ఏటిగడ్డ తండాకు చెందిన భానోత్ కిరణ్ , మహబాద్ మున్సిపాలిటీ, 2.గూడూరు గ్రామానికి చెందిన అలకుంట్ల అనిల్ వారి మీద వారితో పాటు ఉండి పారిపోయిన పరారిలో ఉన్న ఆవు లేగ తండాకు చెందిన గూగులోత నరేష్, బంజార గ్రామానికి చెందిన బానోతు సాయి కిరణ్ అను వ్యక్తుల మీద కేసు నమోదు చేసి బోలెరో వాహనం ను అందులోకి తీసుకోవటం జరిగిందన్నా రు.ఉన్న వీటి విలువ 2,లక్ష రూపాయ లు 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 5000/- రూపాయల విలువ గల 50 కేజీల పటిక, 2000/- రూపాయల విలువ గల 5 లీటర్ల గుడుంబా స్వాదినం చేసుకొవడం జరిగింద న్నారు.చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు.

# చిన్న బంజారా లో సీసీ కెమెరా లు ఏర్పాటు






గార్ల ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి ):మండల పరిధిలో ని చిన్న బంజర గ్రామపంచాయతీ లో చిన్న బంజారా కెలోత్ తండా కట్టుకుంట తండాలో ప్రజా రక్షణార్థం గ్రామ భద్రతకు సర్పంచ్ బానోత్ మోతిలాల్ ఎస్ ఐ సాయికుమార్ 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని రోడ్డు భద్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరుఇసుక ట్రాక్టర్ లు సీజ్

**ట్రాక్టర్ డ్రైవరులు ఓనర్ ల పై కేసు నమోదు.**

**ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**నెల్లికుదురు, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి):**ఎటువంటి ప్రభుత్వ అధికారుల



అనుమతి లేకుండా, దొంగతనంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను సిజ్ చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు.ఎస్సై తెల్పిన వివరాల ప్రకారం మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన వంగూరి. ఉదయ్ కుమార్,మాడ్గుల. మహేష్, మదనతుర్తి గ్రామానికి చెందిన గుండెపాక. ప్రశాంత్, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరు మాండ్ల ఉపేందర్,పెరు మాండ్ల ప్రదీప్, చక్రు తండాకు చెందిన జాతోత్ వీరన్న రూప్లతండా,కేస ముద్రం గ్రామాని చెందిన సరంపల్లి ఉప్పలయ్య లపై కేసు నమోదు చేసి ఆరు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తోలితే వారిపై కఠిన చర్యలు తీసుకోబ డతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జిల్లా బార్ ఆసోసియేషన్ సభ్యులకు ఘనంగా సన్మానం

**మహబూబాబాద్ (ఏప్రిల్ 01):ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**



:మహబూబాబాద్ జిల్లా కోర్టు బార్ ఆసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్ష, కార్యదర్శులు గా నూతనంగా ఎన్నికైన వజావిుడాల సత్యనారాయణ,జనగం సిద్ధార్థ,ఉపాధ్యక్షులువి.హరికృష్ణ,జాయింట్ సెక్రటరీ కోర్ర మున్న,కోశాధికారి కాసాని మౌనిక,బార్ లేడీ రిప్రజెంటేటివ్ ఎన్.రాజమణి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎగ్జిక్యూ మెంబెర్స్,దర్శనం రామకృష్ణ,కటుకూరి శ్రీనివాసులను జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కొత్తగూడెం అడ్వకేట్,బానోత్ రమేష్ నాయక్,టిటిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బోడా లక్ష్మణ్ నాయక్ లు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోన్యాయవాదులుఏజిపిఆరేళ్ళిశ్రీనివాస్,కె.శ్రీనివాస్,బి.చక్ర వర్తి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెంట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**-గూడూరు నూతన సీఐ వినయ్ కుమార్ -కొత్తగూడ ఎస్ ఐ రాజకుమార్**



**కొత్తగూడ ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి :** సాధారణంగా రోడ్డుపై హెల్మెట్ లేకపోతే పోలీసులు చలాన్లు వేయడం మనం చూస్తుంటాం. కానీ మహబూబాబాద్ జిల్లా గూడూరు సర్కిల్ పోలీసులు మాత్రం ఇందుకు భిన్నంగా ఆలోచించారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ ఆదేశాలతో, కుటుంబం అవసరాల నిమిత్తం ద్విచక్ర వాహనం పైన ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు హెల్మెంట్ ధరించి ప్రయాణం చేయండి. మీరు ఒక తండ్రిగా, ఒక కొడుకుగా లేదా ఒక అన్నగా ఇంటికి క్షేమంగా చేరుకోవాల్సిన బాధ్యత మీకు వుంది మీ కుటుంబం మీ పైన ఆధారపడి వున్నది. మీరు మీ ఇంటికి క్షేమంగా చేరుకోవాలంటే హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని పెగడపల్లి గ్రామంలో వాహనదారులకు గుర్తు చేశారు. కొత్తగూడ మండలం లోని పెగడపల్లి గ్రామంలో గూడూరు సీఐ వినయ్ , ఎస్సై రాజ్ కుమార్ పర్యటించి, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి.. మందలించడానికి బదులు, వారి భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మీరు ఇంటికి వెళ్లే వరకు మీ కుటుంబం ఎదురుచూస్తుంటుంది.. మీ ప్రాణం మీ ఒక్కడిదే కాదు, మీ కుటుంబానిది" అని వివరిస్తూ, హెల్మెట్లు లేని 50 మందికి స్వయంగా హెల్మెట్లు బహుకరించారు. పెగడపల్లి గ్రామాన్ని 100% హెల్మెట్ ధరించే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామస్థులకు సూచించారు. జరిమానా కట్టించుకోవడం పోలీసుల లక్ష్యం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరడమే మా ఆశయం అని పోలీసులు తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల యొక్క మేలు కోరుతున్నారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తు సిఐ, ఎస్ఐ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్ద మనుష్యులు యువత పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ మట్టి రవాణా**







**కొండాపూర్ ప్రజా జ్యోతి :** ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గ్రామంలో అభివృద్ధి పేరుతో తెర్పోల్ గ్రామ సర్వే నెంబర్ 34 ప్రభుత్వ భూమిలో నుండి అనుమతులు లేకుండానే రాజకీయ నేతలు అభివృద్ధి పేరుతో ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబి ట్రాక్టర్ల సహాయంతో వందల ట్రిప్పులు తరలించారు. ఇందిరమ్మ ఇళ్ల పునాదులకు 10 లేదా 20 ట్రిప్పులు అవసరం. ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టి ఎటు వెళుతుంది. **అక్రమ మట్టి రవాణాపై గ్రామ పాలన అధికారి మౌనం.** అనుమతుల్లేకుండానే గ్రామంలోకి మట్టి తరలిస్తున్నారని బుధవారం ఉదయం గ్రామ పాలన అధికారికి తెలిసిన పై అధికారులకు(రెవిన్యూ ) సమాచారం ఇవ్వకుండా ఓ రిపోర్టర్ ఫోటోలు తీసి పంపించడంతో అతనితో టైంపాస్ మాటలు మాట్లాడి కాసేపు వాహనాలు నిలిపివేశారు. రాత్రిపూట యధావిధిగా వాహనాలు నడుపుకొమ్మన్నట్లు విశ్వసనీయ సమాచారం. నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పాలన ఆఫీసర్ పై పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. **గ్రామ పాలన ఆఫీసర్ వివరణ** మట్టి గ్రామాల్లోకి తరలిస్తున్నాం అనేది నాకు ఉదయమే తెలుసు కానీ గ్రామాల్లోకి వెళ్తున్న మట్టిని ఆపాలని నాకు తెలియదు. పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లాలి. ఎవరికైనా అమ్ముకుంటున్నారా, అనీ హేళన చేసి రిపోర్టర్కు సమాధానం ఇచ్చాడు. కావున నిర్లక్ష్యం వహించిన గ్రామ పాలన ఆఫీసర్ పై మండల తాసిల్దార్ ఇకపై అక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**

# నూతన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి న్యూస్):** మేజిస్ట్రేట్ కోర్టు 'బార్ అసోసియేషన్' నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఉ వైస్ ప్రెసిడెంట్ బి గోపాల్, జనరల్ సెక్రటరీ గోపాల్, జాయింట్ సెక్రటరీ సోమశేఖర్,జగదీష్ బస్వరాజ్ లైబ్రరీ సెక్రటరీ, బుజ్జమ్మ లేడీ రెప్రజెంటేటివ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు నజియా ఫిర్దోస్, లావణ్య, తుల్జరం బుధవారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ని, వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన ప్యానల్ సభ్యులందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువ ,పూల మాలలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, హొతి (బి) గ్రామ సర్పంచ్ మచ్చేందర్, అల్లిపూర్ కౌన్సిలర్ విజయ రాజు, నాయకులు కల్లెం రవీందర్,హంజా, గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' లో భాగంగా పంచాయితీల్లో గ్రామసభలు

**-పర్యవేక్షణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్**

**అందోలు, ఎప్రిల్01, (ప్రజా జ్యోతి):** 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అందోల్ మండల ఎంపీడీవో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే ఈ గ్రామ సభల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపిడిఓ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందోలు మండల పరిధిలోని గ్రామాలలో గురువారం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరిగే గ్రామ సభలు రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభించి, ముఖ్యమంత్రి వీడియో సందేశం వినిపించాలన్నారు. వివిధ విభాగాల్లో సాధించిన లక్ష్యాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ, ప్రజా ప్రతినిధుల సందేశాలు వంటి అంశాలతో 90 నిమిషాల నిడివి గల సమావేశం గ్రామ సర్పంచ్ ల అధ్యక్షతన తప్పక నిర్వహించాలని ఎంపిడిఓ కార్యాలయం ద్వారా వెలువరిచిన ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను పరిశీలించారు.**

**-ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**-నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**ఏప్రిల్ 1:** సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారంతో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్.హెచ్. ఓ కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనౌ గుర్తించి, ఎన్ హెచ్ఎఐతో చర్చించి, మరమత్తులు చేయించాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.